ప్రజాశక్తి

బుధవారం 26 మార్చి 2025 8 పేజీలు

# కోల్డ్ స్టోరేజీలో ప్రమాదంపై భయాందోళనలు

- దగ్గు, తుమ్ములతో ప్రజలు ఇబ్బందులు
- ఏం జరిగిందో తెలియక అయోమయం
- కంటిమీద కునుకు కరువు
- బాధిత రైతులను ఆదుకోవాలని సిపిఎం, వైసిపి, రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్
- ప్రతి రైతునూ ఆదుకుంటాం : ఎంఎల్ఎ తాతయ్య, నెట్టెం, ఉదయభాను

తిరుమలగిరి అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లో సోమవారం అర్ధరాత్రి జరిగిన భారీ అగ్ని ప్రమాదంతో రైతులు కోట్లాది రూపాయల మేర నష్టపోయారు. కోల్డు స్టోరేజీలో నిల్వ ఉంచిన మిర్చి, బొబ్బర, కంది వంటి పంట ఉత్పత్తులు అగ్నికి ఆహుతయ్యాయి. మిర్చి దగ్ధం కావడంతో దాని నుండి వెలువడిన పొగ, మిర్చి కోరు చట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మిర్చి కోరు, పొగ చుట్టుప్రక్కల గ్రామాలైన షేర్‌మహమ్మద్ పేట, సాయినగర్, జగ్గయ్యపేట పట్టణంలోని శాంతినగర్, తొర్రగుంటపాలెం, సమీపంలోని తెలంగాణా రాష్ట్రం కోదాడ వరకూ వ్యాపించాయి. ప్రజలు దగ్గు, తుమ్ములతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా దగ్గు రావడంతో ఏం జరుగుతుందో తెలియని అయోమయం స్థితిలో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఆయా గ్రామాల వారు చిన్నపిల్లలతో సహా ద్విచక్ర వాహనాలపై పక్క గ్రామాలకు వెళ్లారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ అగ్ని ప్రమాదం రైతులకు కన్నీటి కడగండ్లను మిగిల్చింది. అసలే గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న తరుణంలో జరిగే ఈ అగ్ని ప్రమాదం మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా

అగ్నిప్రమాదం కారణంగా కోల్డ్ స్టోరేజీ నుండి వెలువడుతున్న పొగ

తమకు తీరని నష్టాన్ని మిగిల్చిందని బాధిత రైతులు వాపోతున్నారు.

**ప్రతి రైతునూ ఆదుకుంటాం : ఎంఎల్ఎ రాజగోపాల్, నెట్టెం**

తెల్లవారుజామున ప్రమాద స్థలాన్ని ఎపి ఫైర్ డైరెక్టర్ జనరల్ (డీజీ) మాదిరెడ్డి ప్రతాప్, ఆర్‌డిఒ బాలకృష్ణ, స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మంత్రి, టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం చేరుకుని పరిస్థితి సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి

సంఘటన ప్రాంతంలో ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య, టిడిపి జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాంకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి తదితరులు

తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడారు. నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**బాధిత రైతులను ఆదుకోవాలి**
**ఎపి రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్**

కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు డిమాండ్ చేశారు. అగ్నిప్రమాదం జరిగిన కోల్డ్ స్టోరేజీని వారు

(మిగతా 6లో)

ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్న డ్వామా విజిలెన్స్ జిల్లా అధికారిని బాలాజీ తదితరులు.

## ఉపాధి పనుల్లో అవకతవకలపై విచారణ

**ప్రజాశక్తి - మైలవరం :** ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం మండలం చంద్రగూడెం పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలపై మంగళవారం డ్వామా విజిలెన్స్ జిల్లా అధికారి ఎన్ బాలాజీ విచారణ చేపట్టారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో మల్లె తోటలకు సంబంధించిన 26 మంది రైతులను ఒక్కొక్కరిని పిలిచి వారి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. గతంలో ముగ్గురు ఫిర్యాదు చేయగా, ఇద్దరు విచారణకు వచ్చినట్లు తెలిసింది. రైతులకు ప్రభుత్వం అందించే రాయితీపై డబ్బులను మరొకరికి జమ చేసినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ ఒప్పుకోవటంతో వారి వద్ద నుండి డబ్బులను రికవరీ చేసి రైతులకు అందజేస్తామన్నారు. సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. విచారణకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించలేదు. అసంపూర్తిగానే విచారణ ముగించినట్లు తెలిసింది. ఈకార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ ఉషారాణి, ఎంపీడీవో అనురాధ, ఏపీవో వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

26-3-2025 బుధవారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.24
27-03-2025 గురువారం
సహర్ (ఉదయం) : 4.49

## వంశీ ప్రధాన అనుచరుడు రంగా అరెస్టు

**ప్రజాశక్తి - గన్నవరం :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ ప్రధాన అనుచరుడు ఓలుపల్లి మోహన రంగాను సిఐడి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. టిడిపి కార్యాలయంపై దాడి కేసులో రంగా ప్రధాన నిందితుడిగా ఉన్నారు. రంగాను గన్నవరం పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం సిఐడి పోలీసులు తీసుకువెళ్లారు. రంగా మరికొన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నారు.

# ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నాం

- సమస్యల పరిష్కారంపై విఎంసి కౌన్సిల్‌లో సభ్యుల ఆందోళన
- మంచినీటి సమస్యపై నిలదీత
- వీధి విక్రయదారుల కమిటీ ఏర్పాటుపై వాడీవేడి చర్చ
- దోమలు, కుక్కల నివారణకు డిమాండ్

**ప్రజాశక్తి-విజయవాడ :** సమస్యల పరిష్కారం కోసం ప్రజలు నిలదీస్తుంటే సమాధానం చెప్పుకోలేని దయనీయ స్థితిలో ఉన్నామని పార్టీలకతీతంగా పలువురు కార్పొరేటర్లు ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో వీధి విక్రయదారుల 19 మంది కమిటీ పేర్లు ఆమోదించాల్సిన అంశంపై వాడీవేడి చర్చ జరిగింది. కమిటీ విధి విధానాలు పూర్తి స్థాయిలో తెలిసేంత వరకు ఈ అంశాన్ని వాయిదా వేద్దామని అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. కమిటీ విధి విధానాలు స్పష్టంగా ఉన్నాయని, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జీఓలను అనుసరించి, కోర్టుల నుంచి ఎదురవుతున్న ప్రశ్నలు, ఇబ్బందుల దృష్ట్యా, స్ట్రీట్ వెండర్లకు సంబంధించి ఏదేని నిర్ణయం, చర్య తాను తీసుకోవాలన్నా నగరపాలక సంస్థ పరిధిలో తప్పని సరిగా వీధి విక్రయదారుల కమిటీ ఉండాలని కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. ఈ అంశాన్ని వాయిదా వేసుకుంటూ పోతే కాలం గడిచిపోతోందని సభ్యులడిగిన పలు సందేహాలపై ఆయన సమాధానమిచ్చారు. కమిటీ లేకుండా తానేమి చేసినా అది చట్ట విరుద్ధమవుతుందన్నారు. అయితే ఈ కమిటీపై సభ్యులకు అపోహలు ఉండాల్సిన అవసరం లేదని, పూర్తి స్థాయి నియంత్రణ కౌన్సిల్‌కు ఉంటుందని కమిషనర్ అన్నారు. కమిటీలో ఇద్దరే కార్పొరేటర్లకు అవకాశం ఇచ్చారని, మరింత మంది కార్పొరేటర్లకు అవకాశం కల్పించి, దీనిని క్రమబద్ధీకరణ చేస్తే బాగుంటుందని సీనియర్ కార్పొరేటర్లు బండినాగేంద్ర పుణ్యశీల, ముమ్మనేని ప్రసాద్ సూచించారు. కమిటీ సమర్ధవంతంగా పని చేయాలంటే నగరంలోని ఆయా అసోసియేషన్లకు కూడా ప్రాతినిధ్యం కల్పిస్తే బాగుంటుందని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీధి విక్రయదారులకు గుర్తింపుకార్డులు మంజూరు చేసి, వారికి బ్యాంక్ రుణాలు, (మిగతా 2లో)

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గ, సీనియర్ కార్పొరేటర్ పుణ్యశీల

మాట్లాడుతున్న టిడిపి సీనియర్ కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, కమిషనర్ ధ్యానచంద్ర

## టిడ్కో గృహాలను ఎప్పటిలోగా కేటాయిస్తారు

- సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు ప్రశ్న
- ఆస్తి విలువ ఆధారిత పన్ను రద్దుకు కౌన్సిల్ తీర్మానించాలని డిమాండ్

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఎప్పటిలోగా కేటాయించి అప్పగిస్తారని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు అధికార వైసిపి, రాష్ట్ర కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేయర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ ప్రశ్న వేశారు. ఇప్పటికే నిర్మించిన 6,576 టిడ్కో గృహాలపై అధికారులిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదన్నారు. గృహాలు కేటాయించకుండా బ్యాంక్ రుణాలు అటాచ్మెంట్ చేయడం వల్ల లబ్ధిదారులకు బ్యాంక్‌ల నుంచి రుణలు చెల్లించాలని నోలీసులు వస్తున్నాయని తెలిపారు. అయితే వీటిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. 2017లో టిడ్కో పథకం ప్రారంభమైందని, 12 వేల మందికి పైగా ఇళ్ల కోసం డిడిల రూపంలో ఒక్కొక్కరు రూ.25 వేల నుంచి లక్ష రూపాయల వరకు సదరు లబ్ధిదారులు చెల్లించారని చెప్పారు. రూ.23 కోట్లు లబ్ధిదారుల షేర్ ధనం కాగా, రూ.19.85 కోట్లు చెల్లించినట్లు

(మిగతా 6లో)

## ఏక మొత్తంలో పన్ను బకాయిలు చెల్లిస్తే రాయితీ : విఎంసి కమిషనర్

**ప్రజాశక్తి-విజయవాడ :** ఆస్తి పున్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలున్న వారు ఈనెల 31 లోపు ఒకేసారి ఏక మొత్తంలో చెల్లిస్తే వడ్డీపై 50శాతం రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం 46ను మంగళవారం విడుదల చేసిందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను బకాయిలున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విఎంసి పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లలో ఈనెల 31 వరకు ప్రతి రోజూ నిర్ణీత సమయాల్లో బకాయిలు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

---

**మహారాజశ్రీ నందిగామ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు**

**O.S No. 273/2021**

Between:-
చాపా వెంకటేశ్వర రావు వగైరాలు ... వాదులు
మరియు
కొక్కు సురేఖ ... ప్రతివాది

**ప్రతివాది అడ్రస్:-** కొక్కు సురేఖ, తండ్రి వెంకట సత్యనారాయణ మూర్తి, డోర్ నెం. 23/200ఎ, బచ్చుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నంబరు దావాలో ప్రతి వాదైన కొక్కు సురేఖ అనే మీరు అనేక మార్లు కోర్టు నుంచి నోటీసులు పంపినచో అమలు జరగ నందున మీరు కోర్టు కు హాజరగుటకు ది 4.4.2025వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం గం. 10.30.ని.లకు మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరు కాగలరు. లేనిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో//

వాయిదా తేదీ:04-04-2024. **ఇట్లు**
**బొమ్మిశెట్టి ఫణికుమార్,**
ది. 25-03-2025, **న్యాయవాది,**
నందిగామ. **నందిగామ, ఎన్టీఆర్ జిల్లా.**

---

**గౌరవనీయులైన 14వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, విజయవాడ.**

**ఎఫ్.సి.ఓ.పి. నెం. 175/2025**

వారి మధ్య (Between):
పోలిపోంగు లోకనాథం ..... వాది
మరియు
పోలిపోంగు విజయ మరియు మరొకరు
.... ప్రతివాదులు/ ప్రతివాది నెం: 2

టు,
అంబేద్కర్ (Respondent No: 2),
C/o. వనజ కుమారి - ఇల్లు,
D.No: 18-7-26, ఖుద్దూర్ నగర్, బాప్టిస్ట్ చర్చి దగ్గర, విజయవాడ అర్బన్, కృష్ణా జిల్లా-520 003, ఆంధ్రప్రదేశ్.

**నోటీసు (Notice)**

పై నెంబర్ దావాలో రెండవ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయాలు కోర్ట్ నోటీసు పంపిననూ, తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది: 16-4-2025 వ తేది కి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10:30 ని॥ల.కు., పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని, మీ లాయరు గారి ద్వారా కానీ హాజరు అయ్యి మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచ వలెను. లేని యెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(బై కోర్ట్ ఆర్డరు)

వాయిదా తేది: 16-4-2025
**కురేటి శ్రీనివాస రావు,**
**న్యాయవాది, మంగళగిరి**
**సెల్ :88858 86659**

---

**IN THE COURT OF HON□BLE PRINCIPAL CIVIL JUDGE [SENIOR DIVISION] AT VIJAYAWADA.**

**E.P.NO. 73/2024 A.C.P..NO.194/2019**

BETWEEN:
MARGADARSI CHIT FUND PVT. LTD.
Rep. By it□s Sr. Manager cum Foreman,
LABBIPET BRANCH, VIJAYAWADA-10.
.... DECREE HOLDER.
And
M/S. SRI NARASIMHA ENTERPRISES & OTHERS .... JUDGEMENT DEBTORS.

**JUDGEMENT DEBTOR NO.1**
M/S.SRI NARASIMHA ENTERPRISES,
Rep. By it□s Proprietor
MR.ROKKAM ARAVIND BABU
S/o.R.Bala Krishna,
D.No.9-70-18, Near Fish Market,
Pothina Papaiah Street, Kothapeta,
VIJAYAWADA-520001.

**JUDGEMENT DEBTOR NO.9**
MRS. DEVARABOINA CHANDRALATHA
D/o.Rokkam Bala Krishna, [late] D.No.9-70-18, Near Fish Market, Pothina Papaiah Street, Kothapeta, VIJAYAWADA-520001.

Please take R-22 notice that the above said Execution Peiition filed by the Decree Holder for Recovery of Rs.29,72,855/- with subsequen interest, costs, etc., posted to 02-04-2025 for your appearance. In case of your failure to appear before the Hon□ble Court at 10-30 A.M. on 02-04-2025 either in person or through an Advocate, failing which the matter will be decided exparte.

[By Court Order]

VIJAYAWADA,
22-03-2025.
**SUNKARA RAJENDRA PRASAD**
**ADVOCATE FOR DISPUTANT.**

---

## గ్రామ పంచాయితీ కార్యాలయం- కమ్మనమోలు

నాగాయలంక మండలం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 26-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, కమ్మనమోలు గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్దతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 29-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | పారిశుధ్యం, మరియు కార్యాలయ పనుల నిర్వాహణ | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ పులి విజయకుమార్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, కమ్మనమోలు**

---

## గ్రామ పంచాయితీ కార్యాలయం- టి.కొత్తపాలెం

నాగాయలంక మండలం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 26-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, టి.కొత్తపాలెం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్దతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 29-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వహణ -2 | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ పులి విజయకుమార్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, టి.కొత్తపాలెం**

---

## గ్రామ పంచాయితీ కార్యాలయం- సొర్లగొంది

నాగాయలంక మండలం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 26-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, సొర్లగొంది గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్దతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 29-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | పారిశుధ్యం, మరియు కార్యాలయ పనుల నిర్వాహణ | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ కడవకొల్లు సుబ్బారావు**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, సొర్లగొంది.**

---

## గ్రామ పంచాయితీ కార్యాలయం- పెదపాలెం

నాగాయలంక మండలం

**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 26-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, పెదపాలెం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్దతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 29-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వహణ | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ వెన్నా కుమార్,**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, పెదపాలెం**

---

## గ్రామ పంచాయతీ కార్యాలయం- పెదవిరివాడ

నందివాడ మండలం

**టెండరు ప్రకటన**

**ఓ.సి.నెం: 09/2025/పిఎస్** **తేది: 24-03-2025**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, పెదవిరివాడ గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2025 తేదీ నుండి ది. 31-03-2026వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 28-03-2025వ తేదీ ఉదయం 11 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళల యందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును,

| వ.నెం. | పనివివరం | సంఖ్య | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | పిడబ్ల్యుస్ స్కీమ్ నిర్వహణ మంచినీటి సరఫరా నిమిత్తం | 1 | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.500/-లేదా తత్సమానపత్రం |
| 2. | ఎలక్ట్రీషియన్ | 1 | -డిటో- | -డిటో- |

1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

**సం/ శ్రీమతి గూడపాటి రజిని**
**సర్పంచ్**
**గ్రామ పంచాయతీ, పెదవిరివాడ**

**సం/ యం.ఉషారాణి**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ, పెదవిరివాడ**

---

## గ్రామ పంచాయతీ కార్యాలయం-వెంకట రాఘవాపురం

నందివాడ మండలం

**టెండరు ప్రకటన**

**ఓ.సి.నెం: 09/2025/పిఎస్** **తేది: 22-03-2025**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, వెంకట రాఘవాపురం గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2025 తేదీ నుండి ది. 31-03-2026వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 27-03-2025వ తేదీ మధ్యానం 1 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళల యందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును,

| వ.నెం. | పనివివరం | సంఖ్య | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | పిడబ్ల్యుస్ స్కీమ్ నిర్వహణ మంచినీటి సరఫరా | 1 | ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు | రూ.1,000/-లేదా తత్సమానపత్రం |

1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

**సం/ కాకరాల సుభాష్ చంద్రబోస్**
**సర్పంచ్**
**గ్రామ పంచాయతీ, వెంకట రాఘవాపురం**

**సం/ శ్రీ ఎం.శివ రామ కృష్ణ,**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామ పంచాయతీ, వెంకట రాఘవాపురం.**

---

## గ్రామపంచాయతీ కార్యాలయము, చంద్రాల

**టెండరు ప్రకటన**

**ఆర్ఓసి నెం. నిల్/2025** **తేది : 25-03-2025**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, చంద్రాల గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకుగాను ది. 28-03-2025వ తేదీ శుక్రవారం ఉదయం 10-00 గం.ల నుండి 12-00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.12-30 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ. నెం. | పనిపేరు | పనిచేయు కాలము | ధరావత్తు లేదా హామీపత్రము |
|---|---|---|---|
| 1. | నీటి సరఫరా - 2 (ఇద్దరు) | ది.01-04-2025 నుండి ది.31-3-2026 వరకు | రూ.1000/-లు లేదా హామీపత్రము |
| 2. | వీధిలైట్లు నిర్వహణకు -1 (ఒక వ్యక్తి) ఒక వ్యక్తి సేవలు | - డిటో- | రూ.1000/-లు లేదా హామీపత్రము |
| 3. | స్వీపర్-1 (ఒక వ్యక్తి) | - డిటో- | రూ.1000/-లు లేదా హామీపత్రము |

1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లింపు జరుగును.

**సం/- సర్పంచ్,**
**గ్రామపంచాయతీ, చంద్రాల**

**సం/- పంచాయతీ కార్యదర్శి**
**గ్రామపంచాయతీ, చంద్రాల**

---

## గ్రామ పంచాయతీ కార్యాలయం- శేరిదగ్గుమిల్లి

**టెండరు ప్రకటన**

**తేదీ: 25.03.2025**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, శేరిదగ్గుమిల్లి గ్రామపంచాయతీలో కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది.01-04-2025 నుండి 31-3-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు పనిచేయుటకు గాను ది. 28-03-2025 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2-00 గం.ల నుండి 4-00 గం.ల వరకు గ్రామనంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచేగాని, లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని పేరు | పనిచేయు కాలము | ధరావత్తు లేదా హామీపత్రం |
|---|---|---|---|
| 1. | నీటి సరఫరా - 2(ఇద్దరు) | 1.4.2025 నుండి 31.3.2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రము |
| 2. | వీధి లైట్లు నిర్వహణకు-1 (ఒక వ్యక్తి) | 1.4.2025 నుండి 31.3.2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రము |
| 3. | స్వీపర్-1 ( ఒక వ్యక్తి) | 1.4.2025 నుండి 31.3.2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రము |

**నోట్ :** గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లింపులు జరుగును.

**సం॥ జన్ను లక్ష్మిరాణి,**
**సర్పంచ్,**
**గ్రామపంచాయతీ, శేరిదగ్గుమిల్లి**

**సం॥ ×××××××**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామపంచాయతీ,శేరిదగ్గుమిల్లి**

## గ్రామ పంచాయతీ కార్యాలయం, కలవపాముల

**ఆర్.ఓ.సి. నెం. 05/2025** ఉయ్యూరు మండలం, కృష్ణాజిల్లా.

### టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం ,కలవపాముల గ్రామ పంచాయతీ నందు 01-04-2025 నుండి 31 -03-2026 వరకు ఒక సంవత్సరం కాలము కాంట్రాక్ట్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు ది 28-03-2025 తేదీ 11 గంటల వరకు స్వీకరించబడి .అదే రోజు మధ్యాహ్నం 12 గంటల హాజరైన టెండర్ దారుల సమక్షంలో తెరవబడును. టెండర్ షరతులు ఇతర విషయములు కార్యాలయ పనివేళలయందు అడిగి తెలుసుకోవలెను.

| వ .నెం | పని పేరు | పని కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1 | మంచినీటి సరఫరా నిర్వహణ-3 | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ 1000/- |
| 2 | పారిశుద్ధ్య పనులు-5 | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ 1000/- |
| 3 | వీధి దీపముల నిర్వహణ-1 | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ 1000/- |
| 4 | పారిశుద్ధ్య వ్యాన్ డ్రైవర్-1 | 01-04-2025 నుండి 31-03-2026 వరకు | రూ 1000/- |

**గమనిక:** గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును పంచాయతీ నిధులు నిల్వలను బట్టి వేతనం చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు గాని తిరస్కరించుటకు గాని పంచాయతీ వారికి అధికారము కలదు. టెండర్లు రద్దు పరుచుటకు గాను పంచాయతీ వారికి అధికారము కలదు.

**సం// పొనుగుమాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు**
**సర్పంచ్, కలవపాముల**

**సం// జి.సత్యసాయిబాబు**
**పంచాయతీ కార్యదర్శి, కలవపాముల.**

## గ్రామ పంచాయతీ కార్యాలయం, కొత్తగూడెం

### టెండరు ప్రకటన

**ఆర్ఓసి నెం.5/2025** **తేదీ.26-03-2025**

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం కొత్తగూడెం పంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై సీల్డు టెండర్లు 29-3-2025వ తేదీన శనివారం ఉదయం 12-00 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించిన టెండర్లు అదేరోజు ఉదయం 12-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి తరపున అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు తెరువబడును. కావున సదరు టెండర్లులో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండరు ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనివేళల యందు సంప్రదించి సమాచారం తెలుసుకోవలయును.

| వ.నెం | పని వివరము | కావల్సిన వ్యక్తులసంఖ్య | ధరావత్తు (ఒక్కొక్కరికి) |
|---|---|---|---|
| 1. | పారిశుధ్యం పనులు నిర్వహణ | 2 | రూ.500/- |
| 2. | రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ పనులు | 2 | రూ.500/- |
| 3. | వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులు | 1 | రూ.500/- |

**నోట్:** 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**సం॥ శ్రీ తూంపాటి రాంబాబు**
సర్పంచ్,
గ్రామపంచాయతీ, కొత్తగూడెం

**సం॥ యల్.రవికాంత్**
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, కొత్తగూడెం

## గ్రామపంచాయతీ కార్యాలయం, ఐనంపూడి

**పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా**

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి. నెం.నిల్/2025** **తేది : 25-03-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, ఐనంపూడి గ్రామపంచాయతీ నందు 2025-26 సం॥నకు ఈ దిగువ తెలపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 29-3-2025వ తేదీ శనివారం రోజున ఉదయం 11-00 గం.లకు సదరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం2 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులకు మిగిలిన వివరాలకు పంచాయతీకార్యాలయం పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పోస్టు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ఆఫీస్ అటెండర్-1 | ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | పిడబ్ల్యుఎస్ ట్యాంక్ ఆపరేటర్-1 | " | " |
| 3. | వీధిలైట్లు నిర్వహణకు-ఎలక్ట్రీషియన్-1 | " | " |
| 4. | స్వీపర్-2 | " | " |

**కార్యదర్శినోటు :**
1) సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.
3) సదరు టెండర్ల విషయంలో గ్రామపంచాయతీ వారికి గాని వారి అనుమతి పొందిన వారికి పూర్తి అధికారం కలదు. 4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండర్లు ఖరారు చేయబడును.

**సం/- ఎస్.నాగశ్రీను,**
**పంచాయతీ కార్యదర్శి,**
**ఐనంపూడి గ్రామపంచాయతీ.**

## గ్రామపంచాయతీ కార్యాలయం, వేల్పూరు

**పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా**

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి. నెం.నిల్/2025** **తేది : 25-03-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, వేల్పూరు గ్రామపంచాయతీ నందు 2025-26 సం॥నకు ఈ దిగువ తెలపబడిన పనులు చేయుటకు రోజువారీ కాంట్రాక్టు లేబరు పద్ధతిపై వ్యక్తుల సేవలు అవసరమైనందున ది. 29-3-2025వ తేదీ శనివారం రోజున ఉదయం 11-00 గం.లకు సదరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం2 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులకు మిగిలిన వివరాలకు పంచాయతీకార్యాలయం పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పోస్టు వివరము | టెండరు కాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పిడబ్ల్యుఎస్ ట్యాంక్ ఆపరేటర్-1 | ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధిలైట్లు నిర్వహణకు-ఎలక్ట్రీషియన్-1 | " | " |
| 3. | స్వీపర్-1 | " | " |

**కార్యదర్శినోటు :**
1) సదరు టెండరు విషయంలో గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.
3) సదరు టెండర్ల విషయంలో గ్రామపంచాయతీ వారికి గాని వారి అనుమతి పొందిన వారికి పూర్తి అధికారం కలదు. 4) గ్రామపంచాయతీ వారి ఆమోదం మేరకు టెండర్లు ఖరారు చేయబడును.

**సం/- ఎస్.నాగశ్రీను**
**పంచాయతీ కార్యదర్శి,**
**వేల్పూరు గ్రామపంచాయతీ.**

## వంతెనను పునర్నిర్మించరూ..!

**ప్రజాశక్తి-కోడూరు:** కోడూరులోని శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయం వద్ద ప్రధాన పంట కాలవపై ఉన్న వంతెనను పునర్నిర్మాణం చేపట్టాలని యాత్రికులు కోరుతున్నారు. ఈ వంతెన ఆలయానికి వెళ్లడానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని, వంతెనకు ఇరుపక్కల ఉన్న రిటైనింగ్ వాల్ విరిగి శిథిలావస్థకు చేరిందని తెలిపారు. వంతెనను పునర్నిర్మిస్తే అమ్మవారి జాతర సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా యాత్రికులు అత్యంత సౌకర్యకరంగా ఉంటుంది. స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి వచ్చే జాతర నాటికైనా వంతెనను పునర్నిర్మించాలని కోరుతున్నారు.

## 27న గ్రామసభ

**ప్రజాశక్తి-ఉంగుటూరు:** రీ సర్వేకు సంబంధించిన గ్రామసభ ఈ నెల 27న పెద్ద ఆవుటపల్లి విఆర్ఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నామని తహాశీల్దార్ జె విలమలాకురి అన్నారు. రైతులు వారి భూమి విస్తీర్ణం కొత్త ఎల్ఎంపి నందు సరిచూసుకుని అభ్యంతరాలు ఏమైనా ఉంటే అప్పీల్ పిటీషన్ దాఖలు చేసుకోవాలని, పిటీషన్ ఆధారంగా సర్వే బృందాలు మరలా రీ సర్వే చేసి నిజ నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు గ్రామ రైతులు అందరూ హాజరుకావాలని కోరారు.

## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **భద్రి సుధాకరరావు** S/o: **భద్రి (లేటు) లక్ష్మయ్య,వయస్సు:**46సం॥లు, **నివాసం:** ఇం.నెం. 2-142, ముక్తేశ్వరపురం గ్రామం, జగ్గయ్యపేట మండలం, యన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయిం చుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

__షెడ్యూలు ఆస్తి__: యన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట సబ్ డివిజన్, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, జగ్గయ్యపేట మండలం, ముక్తేశ్వరపురం గ్రామపంచాయితీ లిమిట్స్‌లో చేరిన ముక్తేశ్వరపురం గ్రామంలోని ఆర్‌యస్ నెం.నెం.108/2 దాఖలా య. 10.26 సెంట్లు మింజుమలే య. 0.05 సెంట్లు లేక 242. చ॥గ॥ లు స్థలం, అందు లో మాచే నూతనముగా నిర్మించబడిన డోర్ నెం.5-23/1, అసెస్మెంట్ నెం.817రు గల ఆర్‌సిసి స్లాబు గల గ్రౌండ్ ఫ్లోర్ డాబా ఇల్లు, కప్పు, తలుపులు, దర్వాజలు **డాక్యుమెంట్ :1097/2025,** కరెంట్ వైరు, ఫిటింగ్, మీటరు సర్వీస్, కనెక్షన్ నెం. 780, లెట్రిన్, బాత్ రూంలతో సహా గల ఆస్థికి సరిహద్దులు : **తూర్పు:** సిసి రోడ్డు, **పడమర :** రోడ్డు, **ఉత్తరము :** రోడ్డు, **దక్షిణము :** యంగ్రాతి ఝాన్సీ గారి ఖాళీ స్థలము

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు

**O.S.No. 484/2021**

పేట. వెంకటసుబ్బయ్య, తండ్రి వెంకటేష్, 46 సంవత్సరాలు, వ్యాపారం, సాకిన్ డోర్‌నెం.12/301, గంగమ్మ దేవాలయం వీధి, ప్రొద్దుటూరు టవున్, కడప జిల్లా.

**...వాది**

**Vs**

ఒంటిపులి శ్రీనివాసరావు @ శ్రీను, తండ్రి అంకాలు, 36 సంవత్సరాలు, వ్యాపారం, సాకిన్ సీతానగరం, తాడేపల్లి మండలం, ప్రస్తుతం డోర్‌నెం.45-1-63, D.No.45-1-63, C/o S.B.చికెన్ సెంటర్, రామాలయం పడవలేరు దగ్గర, ఏటూరు రోడ్డు, విజయవాడ. **...ప్రతివాది**

__దావా సమను__

ఈ నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన నీ పైన ప్రామిసరు నోటు నిమిత్తం బాకీ రా కోరి రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావాలో ప్రతివాది అయిన నీకు 21.4.2025 నాడు వాయిదా ఉంటు ఉన్నది. అట్టి తేది నాడు ఉదయం గం.॥10.30 నిమిషములకు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలసింది. లేనంతట నీ పరోక్షము నందు తీర్మానించబడును.

**వాయిదా తేది: 21.4.2025**

**//By Order of the Court//**

**పి.చంద్రశేఖర్**
**వాదిపరం అడ్వకేట్,**
**ప్రొద్దుటూరు, కడప జిల్లా.**

## గ్రామపంచాయతీ కార్యాలయం, గంర్రాయి

### టెండరు ప్రకటన

**తేది : 19-3-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, గంర్రాయి గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 28-3-2025 మధ్యాహ్నం 12 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.28-3-2025 తేదీ మధ్యాహ్నం 2 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

**షెడ్యూలు**

| వ.నెం. | పని వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1.<br>2.<br>3. | పారిశుధ్య నిర్వహణ-3<br>మంచినీటి సరఫరా-2<br>వీధి దీపాల నిర్వహణ-1 | 1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు | 5,000/- |
| | మొత్తం - 6 | | |

**గమనిక :** గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

**సం॥ కొత్తపల్లి లూర్దుమేరి**
**సర్పంచ్,**
**గ్రామపంచాయతీ, గంర్రాయి**

**సం॥ ఎం.సాయిసంధ్య**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామపంచాయతీ, గంర్రాయి**

## గ్రామపంచాయతీ కార్యాలయం, చిల్లకల్లు

### టెండరు ప్రకటన

**తేది : 19-3-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 28-3-2025 మధ్యాహ్నం 12 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.28-3-2025 తేదీ మధ్యాహ్నం 2 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

**షెడ్యూలు**

| వ.నెం. | పని వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1.<br>2.<br>3. | పారిశుధ్య నిర్వహణ, డ్రైవర్-13<br>మంచినీటి సరఫరా-2<br>వీధి దీపాల నిర్వహణ-1 | 1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు | 5,000/- |
| | మొత్తం - 16 | | |

**గమనిక :** పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

**సం॥ జి.నితిన్**
**ప్రత్యేక అధికారి**
**గ్రామపంచాయతీ, చిల్లకల్లు**

**సం॥ బి.శివాజీ**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామపంచాయతీ, చిల్లకల్లు**

## గ్రామపంచాయతీ కార్యాలయం, బూదవాడ

### టెండరు ప్రకటన

**తేది : 19-3-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, బూదవాడ గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 28-3-2025 మధ్యాహ్నం 12 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.28-3-2025 తేదీ మధ్యాహ్నం 2 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

**షెడ్యూలు**

| వ.నెం. | పని వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1.<br>2.<br>3. | పారిశుధ్య నిర్వహణ-16<br>మంచినీటి సరఫరా-2<br>వీధి దీపాల నిర్వహణ-2 | 1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు | 5,000/- |
| | మొత్తం - 20 | | |

**గమనిక :** గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

**సం॥ గుగులోతు లక్ష్మి**
**సర్పంచ్,**
**గ్రామపంచాయతీ, బూదవాడ**

**సం॥ డి.రంగారావు**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామపంచాయతీ, బూదవాడ**

## గ్రామపంచాయతీ కార్యాలయం, షేర్‌మహమ్మద్‌పేట

### టెండరు ప్రకటన

**తేది : 19-3-2025**

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, షేర్ మహమ్మద్‌పేట గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది.31-03-2026 వరకు ఒక సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 28-3-2025 మధ్యాహ్నం 12 గం॥ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. ది.28-3-2025 తేదీ మధ్యాహ్నం 2 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, ఇతర విషయాలు కార్యాలయ పనివేళల యందు తెలుసుకొన వచ్చును.

**షెడ్యూలు**

| వ.నెం. | పని వివరము | కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1.<br>2.<br>3. | మంచినీటి నిర్వహణ-1<br>పారిశుధ్య పనులు-7<br>వీధి దీపాల నిర్వహణ-1 | 1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు<br>1-4-2025 నుండి 31-3-2026 వరకు | 5,000/- |
| | మొత్తం - 9 | | |

**గమనిక :** గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చెల్లించబడును. టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

**సం॥ కె.శ్రీనివాసరావు**
**ప్రత్యేక అధికారి (ఎఇ, పిఆర్)**
**గ్రామపంచాయతీ, షేర్‌మహమ్మద్‌పేట**

**సం॥ కె.నాగేశ్వరరావు**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామపంచాయతీ, షేర్‌మహమ్మద్‌పేట**

వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు

## పి.నైనవరంలోని ప్రభుత్వ భూమిని పేదలకివ్వాలి

**విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 50/1 లో సుమారు 27 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దాన్ని పేదలకు ఇళ్లస్థలాలుగా ఇవ్వాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ భూమి స్వభావాన్ని మార్పు చేసి పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చేందుకు ప్రతిపాదనలు చేయాలని విజయవాడ రూరల్ మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 50/1 ఉన్న ప్రభుత్వ భూమికి మధ్య నుండి ఆర్‌అండ్‌బి రోడ్డు ఉండటం వల్ల రోడ్డుకు ఉత్తరంగా ఉన్న భూమి మెరక ప్రాంతం గానూ దక్షిణంగా ఉన్న భూమి లోతట్టు చెరువుగా ఉందన్నారు. ఈ ఆర్ అండ్ బి రోడ్డు 100 సంవత్సరాలు క్రితం వేశారని, ఈ రోడ్డు నున్న నుండి అంబాపురం వరకు ఉన్న రోడ్డు గతంలో అనేక చేతులు మారిందని అన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం స్వాధీనం చేసుకున్నప్పటినుంచి ఖాళీగానే ఉందన్నారు. దీన్ని పేదలకు స్థలాలుగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కోట కళ్యాణ్, మాతంగి ఆంజనేయులు, సట్టు శ్రీనివాసరావు, ముగడ సురేష్, ఇళ్లస్థలాల పోరాట కమిటీ నాయకులు దావు శ్రీనివాసరావు, కృష్ణవేణి, అయిల జమున, కళావతి, జమ్మి విజయ లక్ష్మి,రాణి, దుర్గ, బుజ్జి, చిదిరాల. లక్ష్మి, శివ పాల్గొన్నారు.

స్థానికుల నుంచి వివరాలడిగి తెలుసుకుంటున్న శ్రీదేవి, తదితరులు

## నగర పరిధిలోనే ఇళ్లివ్వాలి

**విజయవాడ :** భూమి లేని పేదలకు నగర పరిధిలోనే ఇళ్ల నిర్మించివ్వాలని సిపిఎం నాయకులు కోరారు. 61 డివిజన్ వాటర్ ట్యాంక్ ఏరియాలో ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యలపై సమావేశం నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి పాల్గొని ప్రజలసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ సింగ్‌నగర్ ప్రాంతంలో ఎక్సెల్‌లో నిర్మించిన అపార్ట్‌మెంట్స్ ఖాళీగా ఉన్నవి డిస్నీల్యాండ్ 57 ఎకరాలు స్థలం, రైల్వే స్థలం ఖాళీగా ఉన్నాయని, ఈ స్థలాల్లో ఇల్లు లేని పేదలకు రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని కోరారు. ఖాళీగా ఉన్న అపార్ట్‌మెంట్లను ఇల్లు లేని పేదలకు ఇవ్వాలని కోరారు. పనులు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులు దృష్టిలో పెట్టుకొని పెరుగుతున్న ఇంటి అద్దెలు కట్టలేని స్థితిలో కుటుంబం మొత్తం కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఆదుకోవాలని కోరారు. ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజల దగ్గర నుంచి కరెంటు ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమని తెలిపారు. ఈ నెల 28న జరగనున్న మహాధర్నా బందర్ రోడ్‌లో ఉన్న కలెక్టర్ కార్యాలయం దగ్గరికి అందరూ అర్జీలతో రావాల్సిందిగా కోరారు. సిపిఎం నగర్ నాయకుల చింతల శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శ సిహెచ్.అరుణ, పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయిలపై 50 శాతం రాయితీ

**ప్రజాశక్తి - నందిగామ :** 2024-25 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను (భవనాలు, ఖాళీ స్థలం పన్నులు) ఏకమొత్తంగా ఈనెల 31 లోపు చెల్లించిన వారికి ఆస్తి పన్ను బకాయిలపై 50శాతం వడ్డీ మినహాయింపు ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఇవి.రమణ బాబు పేర్కొన్నారు. ఇప్పటికే వడ్డీతో ఏకమొత్తంలో పన్ను చెల్లించిన వారు చెల్లించిన వడ్డీని 2025-26 ఆర్థిక సంవత్సరం డిమాండ్‌పై సర్దుబాటు చేయనున్నట్లు తెలిపారు. నీటి కుళాయి పన్నులు కూడా సకాలంలో చెల్లించాలని, సెలవు దినాల్లో కూడా నందిగామ పురపాలక సంఘ కార్యాలయాల్లో గల పురసేవ కౌంటర్‌లో అన్నిరకాల పన్నులు కట్టించుకుంటారని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులపై కక్ష సాధింపు

**- విద్యార్థులను అడ్డుకుంటున్న కొందరు రాజకీయ నాయకులు**

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ మండలం లింగాలపాడు మండల పరిషత్ హరిజనవాడ పాఠశాలలో గత కొన్ని నెలల నుండి పాఠశాల లో మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వహణలో రాజకీయ విభేదాలు తలెత్తాయి. 22 సంవత్సరాలుగా ఎటువంటి ఆటంకాలు లేకుండా విద్యార్థులకు రుచికరంగా మధ్యాహ్నం భోజనం ఏజెన్సీని గ్రామానికి చెందిన వేల్పుల ఏసోబు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే సరుకులే వండుతున్నట్లు ఏసోబు చెబుతున్నారు.

**న్యాయం చేసిన కోర్టు**

అయితే అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యాహ్నం ఏజెన్సీని మార్చి తమ మంది మార్చాలన్ని పెట్టుకుని మధ్యాహ్నం భోజనం వండుతున్నారు. తనకు అన్యాయం చేయాలని ఏజెన్సీ నిర్వాహకులు వేల్పుల ఏసోబు హైకోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకొని మరల యథావిధిగా వేల్పుల ఏసోబు పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వహిస్తున్నారు. అయితే గత వారం రోజుల నుండి ఏజెన్సీ నిర్వహణ సరిగా లేదని, దళితుడైన ఏసోబు భోజనం వండటానికి వీలు లేదని, పాఠశాల హెచ్‌ఎంపై కొందరు రాజకీయ నాయకులు ఒత్తిడి తీసుకు వస్తున్నారు. దీంతో పాఠశాల హెచ్‌ఎంపై, విద్యార్థుల తల్లిదండ్రులపై కూడా ఒత్తిడి తీసుకువచ్చి భోజనం సరిగా లేదని వంకలు చూపుతూ పిల్లలను స్కూలుకు వెళ్లనీయకుండా రాజకీయాలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తమయ్యాయి. వాస్తవంగా నందిగామ మండల విద్యాశాఖ అధికారి పాఠశాల విజిట్ చేసి భోజనం రుచికరంగా చేస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయాలు రికార్డు చేసుకుని వెళ్లినట్లు సమాచారం.

**దళితుడైన నన్ను జైలుకు పంపించారు : వేల్పుల ఏసోబు, ఏజెన్సీ నిర్వాహకులు,**

'లింగాలపాడు గ్రామ టిడిపి నాయకులు ఉమ్మనేని విక్రమ్ అగ్రకులంహరంతో నాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి పార్టీకి ప్రచారం చేయలేదని అక్కసుతో నా కుమారులు చేస్తున్న ఉద్యోగం తీయించారు. నాకు స్థలం లేక పొరంబోకు స్థలంలో నివస్తుంటే స్థానికేతురులను రెచ్చగొట్టి నాకు స్థలం లేకుండా చేసి ఎటువంటి కారణం లేకుండా జైలుకు పంపించారు. కొంతమందిని ప్రలోభాలకు గురి చేసి విద్యార్థులను స్కూలు రాకుండా అడ్డుకుంటున్నారు'

**దళిత కుటుంబంపై కక్ష సాదింపు చర్యలకు పాల్పడుతున్నారు : వేల్పుల కళావతి,**

**లింగాలపాడు హరిజన వాడ పాఠశాల మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ హెల్పర్**

లింగాలపాడు గ్రామ గ్రామంలో పేద దళిత కుటుంబంపై గ్రామ టిడిపి నాయకులు ఉమ్మనేని విక్రమ్ అగ్రకులంహరంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడు. నన్ను, నా భర్త ఏసోబు, నా కుమారులపై తొమ్మిది నెలలు నుండి ఉమ్మనేని విక్రమ్ తమను మానసికంగా వేధిస్తున్నాడు.

**23 సంవత్సరాలుగా చక్కటి భోజనం పెడుతున్నారు : మందా రాజ్యలక్ష్మీ, లింగాలపాడు, హరిజన వాడ**

వేల్పుల వేసోబు, కళావతి 23 సంవత్సరాలుగా ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా విద్యార్థులకు నాణ్యమైన, రుచి కరమైన భోజనం పెడుతున్నారు. ఏసోబు కుటుంబ సభ్యులకె భోజనం ఏజెన్సీ కొనసాగించాలి.

# మధ్యాహ్న భోజన ఏజెన్సీ వర్కర్‌పై వేధింపులు ఆపాలి

**యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ**

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** మూలపాడు హైస్కూల్లో తొలగించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ వర్కర్ కె.రమణమ్మపై కక్ష సాధింపు చర్యలు ఆపి, తక్షణమే కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.సుప్రజ డిమాండ్ చేశారు. కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ మూలపాడు హెచ్‌ఎం రాక్ పిల్లర్‌కు సిఐటియు బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ మూలపాడు హైస్కూల్లో అక్రమంగా తొలగించిన మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వర్కర్ కొండల రమణమ్మను, హెల్పర్స్ విషయంలో రాజకీయాలకు అతీతంగా, మానవత్వంతో హెచ్‌ఎం వారు ఆలోచించి రమణమ్మను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో చిక్కీల తయారీకి నమూనా మూలపాడు హైస్కూలు రమణమ్మతోనే రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ అమలు చేశారని, రాష్ట్రంలోని మూలపాడు హైస్కూల్ ఏజెన్సీ వర్కర్ రమణమ్మ భోజనాలు వండటంలో మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు. అమ్మ లాగా విద్యార్థులకు అన్నం పెట్టే రమణమ్మను పాఠశాల విద్యా కమిటీ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార దుర్వినియోగానికి పాల్పడి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ విద్యా శాఖ మంత్రి లోకేష్ ఎవర్ని తొలగించొద్దని ఆదేశాలను కూడా మూలపాడు టిడిపి నాయకులు బేఖాతరు చేస్తూ, ఆగస్టులో డిఇఒ ఎవరిని తొలగించొద్దని ఆర్డర్స్ ఇచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పిల్లల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వినతిపత్రం అందజేస్తున్న సుప్రజ, రమణమ్మ, మహేష్, తదితరులు

**23 సంవత్సరాలు పిల్లలకు వండి పెడుతున్నా : మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్, రమణమ్మ**

' 23 సంవత్సరాలు మధ్యాహ్న భోజన పథకం కింద పిల్లలకు అమ్మలా వండి పెట్టాను. రాష్ట్ర అధికారుల సైతం మూలపాడు పాఠశాల భోజనాలు ఇతర ఆహార పదార్థాలు బాగున్నాయని మెచ్చుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వారు అనుయాయులకు న్యాయం చేయడం కోసం పిల్లలకు అన్యాయం చేసే కార్యక్రమంలో భాగంగా నన్ను తొలగించారు. ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ జోక్యం చేసుకొని న్యాయం చేయాలి' అని రమణమ్మ కోరింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్, మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కె.రాజేశ్వరి, తొలగించిన మూలపాడు హెల్పర్స్ బుజ్జి, రాజేశ్వరి, మరియమ్మ, అంజమ్మ, సునీత పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక 41వ డివిజన్ భవానీపురంలో గల గాలీబ్ షహీద్ దర్గా నందు వైసిపి నాయకులు షేక్ రెహమాన్ ఆధ్వర్యంలో మంగళవారం పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో ముస్లిం సోదరులు, వైసిపి నాయకులతో కలిసి మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇన్చార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్, ఎండీ ఇర్ఫాన్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజ, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ గౌస్

మొహిద్దీన్, జిల్లా మైనారిటీ వైసిపి అధ్యక్షులు షేక్ మస్తాన్, ముస్తాక్ అహ్మద్, వైసిపి నాయకులు అబ్దుల్ సత్తార్, మహ్మద్ అల్తాఫ్, ఎండీ ఇషాక్, బద్రుద్దీన్, అబ్దుల్ కాయుమ్, అత్తా మొహిద్దీన్, నసీమ్, ఇలియాస్, బడేమియా, మహ్మద్ గౌస్, యూనస్, గోరు సలీం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని 18వ వార్డు చెరువు బజారు 3 అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతల సౌకర్యం కోసం 10 కుర్చీలు ప్రముఖ వ్యాపారవేత్త చౌడవరపు జగదీష్ సౌజన్యంతో జిల్లా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వాసవి సేవా సమితి ట్రెజరర్ కంభంపాటి రవికుమార్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లత, సుజాత, జహీదాబేగం, వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా వాసవీ సేవా సమితి గౌరవ అధ్యక్షులు పేరూరి నరసింహారావు, అధ్యక్షులు యాన్నాకుల రాంబాబు, ఆర్గనైజర్ పువ్వాడ పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధులు బహిష్కరణ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం బార్ అసోసియేషన్ న్యాయవాది ఇశ్రాయేలును అత్యంత కిరాతకంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ 'న్యాయవాదుల రక్షణ చట్టం' అమలును విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఇ వి జగన్నాధరావు, శ్యామల నరసింహ రెడ్డి, ఎం ఆంజనేయులు, రావూరి ప్రసాద్, కె ప్రతాప రెడ్డి, అశోక్ , నరేష్, చిన్న గాంధీ, అంకమ్మ రాజు పాల్గొన్నారు.

## వీల్‌ఛైర్ బహూకరణ

**ప్రజాశక్తి - భవానీపురం :** 47వ డివిజన్ పరిధిలోని కెఎల్.రావు నగర్‌కు చెందిన 11 ఏళ్ల వికలాంగ బాలుడు ఏసుబాబు ఎంఎల్‌ఎ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి భవానీపురంలోని ఎన్‌డిఎ కార్యాలయంలో వీల్‌ఛైర్‌ను బహూకరించారు. ఎంఎల్‌ఎ సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను మంగళవారం అందజేశారు. నడవలేని స్థితిలో ఉన్న బాలుడికి వీల్ ఛైర్ అందించడంతో బాలుడి తల్లిదండ్రులు ప్రభాకర్, మేరీ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కూటమి నేతలు నాగోతీ రామారావు, వెంపలి గౌరీ శంకర్, కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగిన గెస్ట్ లెక్చర్ సిరీస్

**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చర్ సిరీస్ రెండో రోజు మంగళవారం కూడా కొనసాగింది. విజయవాడ వి.అర్.సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నరేష్ ముఖ్య అతిథిగా హాజరై ఇంజినీరింగ్ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ ద్వారా శాస్త్రీయ అంశాలపై దష్టి పెట్టడం, మేధోపర మైన, విశ్లేషణాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడం, భవిష్యత్తు ప్రాజెక్టులపై పనిచేయడానికి ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు, కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి వి.జె.మోజెస్, ట్రెజరర్ కిషోర్ బాబు, కరెస్పాండెంట్ పి.నాగేశ్వ రరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు బాపనయ్యకు నివాళి

చల్లపల్లిలో...

కంకిపాడులో...

**ప్రజాశక్తి-చల్లపల్లి:** జీవితాన్ని పీడిత ప్రజా ఉద్యమాలకు, విప్లవ సాధనకు అంకితం చేసిన నేత గుంటూరు బాపనయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో మంగళవారం గుంటూరు బాపనయ్య 47వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ చల్లపల్లి జమిందార్ మిగులు భూముల పోరాటంలో లాఠీ దెబ్బలు తిన్నా, గుర్రాలతో తొక్కించినా జైలు శిక్ష అనుభవించినా తాను ఎంచుకున్న పోరాట బాటను బాపనయ్య చివరి వరకు వీడలేదని అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ఎర్రజెండాను దళిత వాడలలో ఎగురవేసి దళితుల సామాజిక ఆర్థిక సమానత్వం కోసం పోరాడారని వివరించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పని చేశారన్నారు. జీవితాంతం పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శీలం నారాయణరావు, మాదల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి యద్దనపూడి మధు, వెనిగళ్ల వసంతరావు, మహమ్మద్ కరిముల్లా, బందారు కోటేశ్వరరావు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, బల్లా వెంకటేశ్వరరావు, ఆదినారాయణ, లంకపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కంకిపాడు:** గుంటూరు బాపనయ్య 47వ వర్ధంతి స్థానిక మండేపూడి నాగభూషణరెడ్డి భవన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంటిబాబు అధ్యక్షత వహించారు. ముందుగా బాపనయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఈడ కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎం మండల కార్యదర్శి టి.నరేష్ మాట్లాడుతూ గుంటూరు బాపనయ్య తన జీవితమంతా పీడిత ప్రజల కోసం ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, కుమారి, జాన్ మోజెస్, శ్రీనివాసరావు, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

**మోపిదేవి:** గుంటూరు బాపనయ్యకు మోపిదేవిలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు, జిల్లా కౌలు రైతుల సంఘం నాయకులు పంచకర్ల రంగారావు నేతృత్వంలో బాపనయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి మండల కమిటీ సభ్యులు సిరివెళ్ల రాజశేఖర్, మరియ సురేష్ బాబు, బెజవాడ నాగేశ్వరరావు, కర్ర వెంకటేశ్వర్లు, కొమ్ము జయరావు, పులివర్తి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 28న జాబ్‌మేళాలు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 28న శుక్రవారం గుడివాడలోని కెబిఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ప్రకటనలో తెలిపారు. టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి డి.విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిష్టర్ కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9666654641, 98488 19682 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

**అవనిగడ్డ:** ఈ నెల 28న అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డాక్టర్ పి సురేష్‌కుమార్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలో వారి విలేకరులతో మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో ముత్తూట్ మనీ లిమిటెడ్, కేవల్ గ్రూప్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు 6300618985, 7995534572 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## ఆర్గానిక్ పంటల సాగుతో రైతులకు లబ్ధి : మండలి

**ప్రజాశక్తి-మోపిదేవి:** రైతులు మార్కెట్లో డిమాండుకు అనుగుణమైన పంటల సాగుపై దృష్టి పెట్టాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం వెంకటాపురంలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ అనుబంధ కృషి విజ్ఞాన కేంద్రం - ఘంటసాల ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా వేసవిలో వివిధ పంటల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. రైతులు క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సహజసిద్ధంగా భూసారం పెంచుకునే ప్రయత్నం చేయాలన్నారు. రైతులకు మేలు చేసే అంశాలు, రైతుల సమస్యలు పరిష్కరించే అంశాలపై కూటమి ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో రూ.12 కోట్లతో సాగు రంగానికి అవసరమైన అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. తీర గ్రామాల్లో ఔట్ ఫాల్ స్లూయిజులను రూ.38 కోట్లు నాబార్డ్ నిధులతో పునర్నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం డీపీఎం పార్థసారధి మాట్లాడుతూ వేసవిలో నవ ధాన్యాలు సాగు చేయాలని కోరారు. రైతులు పచ్చిరొట్ట పైరులకు బదులుగా తొలకరి ముందు పంట వైవిధ్యం జీవ వైవిధ్యం సాధన కోసం వేరు వ్యవస్థ బలపడేందుకు అనువైన నవ ధాన్యాల సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దనరావు, సర్పంచ్ తుమ్మా సోమలమ్మ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు, ఏడీఏ జయప్రద, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.సుధారాణి పాల్గొన్నారు.

## 2న విద్యా రంగ సమస్యలపై ధర్నా

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 12వ పిఆర్‌సి సాధన, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల రెండో తేదీన బందరు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది బాబూ రాజేంద్రప్రసాద్, జిల్లా ఛైర్మన్ బి.లంకేశ్వరరావు, సెక్రటరీ జనరల్ దోనే అశోక్ కుమార్ తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలని, 12వ పిఆర్‌సి కమిషనర్‌ను నియమించాలని, వెంటనే మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని, 11వ పిఆర్‌సి బకాయిలను, డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియంను కూడా సమాంతరంగా కొనసాగించాలని తదితర డిమాండ్లతో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్‌సిల సమస్యల పరిష్కారానికి చర్యలు : శ్రీదేవి

మాట్లాడుతున్న శ్రీదేవి

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సిల సంక్షేమం కోసం ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు రూ.341 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందని, వచ్చే ఏప్రిల్‌లో మొదటి వారంలో వివిధ పథకాలు ప్రకటిస్తామని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి వెల్లడించారు. మంగళవారం మచిలీపట్నం ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కృష్ణాజిల్లాలో షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్నతి పథకం, భూమి కొనుగోలు పథకం తదితర పథకాల స్థితిగతులను తెలుసుకునేందుకు వచ్చామన్నారు. గత ఐదేళ్లలో ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టి ఎలాంటి సబ్సిడీ పథకాలు అమలు కాలేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 341 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించిందని, ఆ నిధులు త్వరలో విడుదలవుతాయని చెప్పారు. ఉపాధి పథకం కింద పది లక్షల రూపాయల్లోపు కార్లను నిరుద్యోగ యువతీ యువకులకు అందజేయాలని ప్రతిపాదించామన్నారు. ఈ పథకం కింద 4 లక్షల వరకు సబ్సిడీ అందించనున్నామన్నారు. నాలుగు వేల ఆటోలను కూడా మంజూరు చేస్తామన్నారు. 25 లక్షల రూపాయల వ్యయంతో విద్యుత్ వాహనాల ఛార్జింగ్ పాయింట్లు విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి పట్టణాలలో ఏర్పాటు అయ్యేలా చూస్తామన్నారు. ఉన్నతి పథకం కింద 2.10 కోట్ల రూపాయల వ్యయంతో 152 యూనిట్లను మంజూరు చేసిందని అందులో కృష్ణా జిల్లాలో 70 యూనిట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 82 యూనిట్లు ఉన్నాయన్నారు. అందులో 50 వేల రూపాయలను లబ్ధిదారులకు నేరుగా సబ్సిడీ అందించామన్నారు. జిల్లాలో 26 షాపింగ్ కాంప్లెక్సులు ఉన్నాయని, అందులో 130 షాపులు ఉన్నాయని, వాటిలో 74 పనిచేస్తున్నాయని 56 పనిచేయడం లేదని, శిథిలావస్థలో ఉన్న షాపులను పునరుద్ధరించేందుకు 1.50 కోట్ల రూపాయల వ్యయంతో అంచనాలు సిద్ధం చేశారని త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునయ్య, ఇన్చార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షాహిద్ బాబు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై అవగాహన

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా):** నేడు సమాజంలో బాలికలు, యువతులు, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం నిరంతరం సిద్ధంగా ఉంటుందని, ఆపద వస్తే పోలీసు వారి సహాయం కోసం అర్థించడం ఎంత ముఖ్యమో, అలాగే ప్రతి మహిళ తనకు తాను ఒక ఆయుధంగా మారాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి నాయుడు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని స్పందన సమావేశ మందిరంలో మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణకై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. ఏదైనా అనుమానకర పరిస్థితులు ఎదురైతే 181, 121, 1098 నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ రక్షణను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసు వెంకటేశ్వరరావు, సిడబ్ల్యుసి ఛైర్పర్సన్ కే.సువార్త, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.రాణి పాల్గొన్నారు.

## 150 మందికి వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-నందివాడ:** మండలంలోని ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహపురం గ్రామంలో సాయివరలక్ష్మి ప్రథమ చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో సురక్ష మల్టీస్పెషాలిటీ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, డాక్టర్ అభిషేక్, డాక్టర్ శ్యాంసుందర్‌రాజు పాల్గొన్నారు.

## ముగ్గురు దొంగలకు జైలు

**ప్రజాశక్తి-గన్నవరం:** గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో బెదిరించి నగలు దోచుకుపోయిన కేసులో ముగ్గురు వ్యక్తులకు మంగళవారం గన్నవరం న్యాయస్థానం మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించింది. 2024 ఆగస్టు 26వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో ముస్తాబాద్ రోడ్డు, రిలయన్స్ గోడౌన్ దగ్గరలో కుక్కల వెంకటేశ్వర్లు తన మరదలుతో కలిసి విజయవాడ వైపు నుండి వస్తుండగా నలుగురు వ్యక్తులు బెదిరించి వారి వద్ద ఉన్న బంగారు నగలు, ఫోను బలవంతంగా తీసుకుని పారిపోయారు. బాధితులు గన్నవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందితులు పాలపర్తి వెంకన్న (జక్కంపూడి), నల్లగొండ సురేష్ (విజయవాడ), నక్క గోపి( విజయవాడ)లను పోలీసులు అరెస్టు చేసి గన్నవరం కోర్టులో హాజరుపరిచారు. నాల్గో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితులపై నేరం రుజువు కావడంతో జైలు, జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది.

## ఇఫ్తార్ విందు

**ప్రజాశక్తి-గన్నవరం:** బాపులపాడు మండలం కొత్త మల్లవల్లిలోని ముస్లింలకు సయ్యద్ కాలీషావలి ఇఫ్తార్ విందు మంగళవారం రాత్రి ఇచ్చారు. ముఖ్య అతిథులుగా గన్నవరం శాసనసభ్యుల సోదరుడు యార్లగడ్డ సతీష్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, ప్రవంతి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరమాచనేని సత్యప్రసాద్, బాపులపాడు మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్ తదితరులు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** మహిళలపై అత్యాచారాలను ఖండించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి.కీర్తి అన్నారు. మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మంగళవారం మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ వీరవనేనిగూడెంలో బాలికను అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు వెనకబడి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లమ్మ, వీరమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 26న రౌండ్‌టేబుల్‌తో మాకు సంబంధం లేదు

### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్

**ప్రజాశక్తి - విజయవాడ :** తమ యూనియన్ నుండి బహిష్కరణకు గురైన మిరియాల బాలకాశీ ఎఐటియుసి అనుబంధం పేరుతో ఆ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్న రౌండ్‌టేబుల్ సమావేశంతో తమ యూనియన్‌కు ఎటువంటి సంబంధంలేదని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం, రిజిస్ట్రేషన్ నెం. హెచ్-176) రాష్ట్ర అధ్యక్షులు జల్లేడ రాజశేఖర్, రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు బొజ్జా సుమన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులతోపాటు మీటర్ రీడర్లను, వాచ్‌మెన్లను కోర్టు కేసుల పేరుతో బాలకాశీ ఆర్థికంగా మోసం చేశారని, కాంట్రాక్టు సంస్థ అయిన షిర్డీసాయి కంపెనీ వద్ద డబ్బులు వసూలు చేసుకుని తన సొంతానికి వినియోగించుకుని కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం చేశారని గుర్తుచేశారు. దీంతో 2023 డిసెంబరు 2న తమ యూనియన్ నుండి ఆయనను బహిష్కరించినట్లు తెలిపారు. అయినా ఆయన ధోరణిలో మార్పు రాకపోగా, తమ యూనియన్ పేరుతోనే కార్యకలాపాలు సాగిస్తూ, కార్మికుల నుండి డబ్బులు వసూలు చేస్తూ మరోసారి మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల బాలకాశీ వంటి వ్యక్తుల బారినపడకుండా కార్మికులు, కార్మిక సంఘాలు జాగ్రత్త పడాలని రాజశేఖర్, సుమన్ సూచించారు.

## పారిశుధ్య కార్మికుల ధర్నా

**ప్రజాశక్తి - తిరువూరు :** తమ సమస్యలు పరిష్కరించాలని పారిశుధ్య కార్మికులు తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. శానిటేషన్ పరికరాలివ్వాలని, సచివాలయాల్లో, నగర పంచాయతీ కార్యాలయంలో టాయిలెట్స్ శుభ్రం చేసి వాడకానికి అందుబాటులోకి తీసుకురావాలని, పుష్‌కార్టు, ట్రాక్టర్లు, చిన్న జెసిపి రిపేర్ చేయించాలని, జిల్లావ్యాప్తంగా అన్ని మున్సిపాల్టీల్లో అమల్లో ఉన్న ఒకే చోట మస్టర్ విధానాన్ని తిరువూరులో కూడా అమలు చేయాలని, అదనపు కార్మికులను తక్షణమే ఆప్కాస్‌లోకి తీసుకోవాలని తదితర డిమాండ్లతో కమిషనర్ లోవరాజుకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు మండల కార్యర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు చాట్ల నాగరాజు, ఎం.నాగరాజు, రవి, గురవయ్య, రమణ, కృష్ణవేణి, వెంకటరమణ, నరసింహారావు కార్మికులు పాల్గొన్నారు.

## దాడిపై విచారించాలి

**ప్రజాశక్తి - వత్సవాయి :** ఈనెల 17న జరిగిన దళితులపై జరిగిన దాడి విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు మంద పిచ్చయ్య మాదిగ, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏసుపోగు రవి మాదిగ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వత్సవాయికి చెందిన వడ్డెర కాలనీ యువకులు కర్రలతో రాడ్లతో ఎస్‌సి కాలనీలో ఉన్న మాదిగకు చెందిన రాయల మధుపై హత్యాయత్నానికి పాల్పడ్డారని సిసి పుటేజ్‌లో క్లియర్‌గా కనబడుతుందని తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి విచారణ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విచారణ జరపకుంటే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. జగ్గయ్యపేట మండల అధ్యక్షులు సంగ్రు దావీదు, మార్కపూడి బాబు, గురునాథం పాల్గొన్నారు.

## 31లోపు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

**ప్రజాశక్తి - తిరువూరు :** సొంతంగా సాగుభూమి ఉన్న రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని తిరువూరు మండల వ్యవసాయ అధికారి పి.పద్మ అన్నారు. వ్యవసాయ రంగం డిజిటలైజేషన్, ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు నేరుగా రైతాంగానికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ ఈనెల 31తో ముగియనుంది. దీంతో ఫోన్ నెంబర్‌తో లింక్ అయిన ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకాలు జిరాక్స్ కాపీలతో వారివారి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి రైతు గుర్తింపు సంఖ్య కొరకు నమోదు చేయించుకోవాలని కోరారు. ప్రక్రియ ద్వారా ఆధార్ కార్డు తరహాలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యూనిక్ ఐడి కలిగిన రైతులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సాగుకు పెట్టుబడి సాయం వంటి ప్రోత్సాహకాలు అందుతాయని ఏఒ తెలిపారు.

ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

ప్రమాదం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రైతు, కౌలు రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు పి.వి.ఆంజనేయులు, సైదులు

ప్రమాదం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వైసిపి నేతలు

## కోల్డ్ స్టోరేజీలో ప్రమాదంపై భయాందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో సుమారుగా 50వేల మిర్చి బ్యాగులు తగలబడినట్లు రైతులు తెలిపారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి అగ్నిప్రమాదం వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి తగిన నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. మార్కెటింగ్ శాఖ అధికారులు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, షేక్ గౌస్‌మియా పాల్గొన్నారు.

**బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం డిమాండ్**

సాయి తిరుమల కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాద బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి డిమాండ్ చేశారు. సంఘటనా స్థలాన్ని సిపిఎం నేతలు పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును యాజమాన్యాన్ని, రైతులను అడుగు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఒక్కో రైతు 20 టిక్కీల నుండి 100 టిక్కీల వరకు స్టోరేజ్ చేశారని తెలిపారు. నిల్వ చేసిన పంటలు మొత్తం అగ్నికి ఆహుతయ్యాయని తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట కష్ణ, దంతాల నరేంద్ర, కె బాలు, రావిళ్ల నాగశేషు, కె వెంకటేశ్వరరావు, షేక్ గౌస్‌మియా పాల్గొన్నారు.

**రైతులకు యాజమాన్యం తగిన పరిహారం ఇప్పించాలి**

**సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ**

కోల్డ్ స్టోరేజ్‌లో రైతులు నిల్వచేసుకున్న పంటలు అగ్నికి ఆహుతై నష్టపోయిన రైతులకు యాజమాన్యం తగిన పరిహారం ఇప్పించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. అసలే గిట్టుబాటు ధరలులేక అల్లాడుతున్న చిన్న, మధ్యతరగతి రైతులకు ఈఘటన అశనిపాతమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయం అందించాలని కోరారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన వైసిపి నాయకులు ప్రమాదం జరిగిన కోల్డ్ స్టోరేజి ప్రాంతాన్ని వైసిపి రైతు విభాగం అధ్యక్షులు ఏలూరి శివాజీ, పార్టీ పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్ పరిశీలించారు. అక్కడ మిర్చి రైతులని కలిసి మాట్లాడి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాద ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మార్కపూడి గాంధీ, సిహెచ్. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం**

**జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను**

కోల్డ్ స్టోరేజ్ ఘటనలో నష్టపోయిన రైతులను ఆదుకుంటామనిజనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలిపారు. ప్రమాదం జరిగిన కోల్డ్ స్టోరేజిని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ ఈ ప్రమాదం దురదృష్టకరమన్నారు. బాధిత రైతులు అధైర్యపడొద్దని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం కూడా రైతులకు న్యాయం చేయాలని కోరారు.

**తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి**

**చిరుమామిళ్ల హనుమంతరావు, రమేష్, రాము**

అగ్ని ప్రమాదానికి గురై నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఏపి రైతు సంఘం నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, సంఘం వత్సవాయి మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, సిపిఎం వత్సవాయి మండల కార్యదర్శి బి.రాము డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

## ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారాలకు సేఫ్ జోన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొందరు అండదండలతో ప్రధాన రహదారులతోపాటు డివిజన్లలో ఎక్కడ బడితే అక్కడ చిరు వ్యాపారులు తోపుడుబండ్లు పెట్టుకోకుండా, క్రమ పద్ధతిలో పెట్టుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, కార్పొరేటర్ వీరమాచినేని లలిత అన్నారు. స్థానిక కార్పొరేటర్ల సూచనలను పరిగణలోకి తీసుకుంటూ కమిటీ పనిచేసే విధంగా సవరణ చేస్తూ సమావేశం నిర్ణయం చేసింది. నగరపాలక సంస్థలోని ఆయా ముఖ్య విభాగాలన్నీ ఇన్‌ఛార్జీ అధికారులతోనే నడుపుతున్నందున పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయిందని, ఎస్టేట్, ప్రజారోగ్య విభాగం, రెవెన్యూ విభాగంలోని పలువురు దిగువ స్థాయి అధికారులు అందరూ ఇన్‌ఛార్జీలేనని, దీంతో కార్యాలయ కార్యకలాపాలన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, ఇతర పలువురు కార్పొరేటర్లు పేర్కొన్నారు. ముఖ్యఅధికారులను త్వరగా భర్తీ చేసే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని మేయర్... కమిషనర్‌కు సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. పారిశుధ్య నిర్వహణపై సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయరెడ్డి, ఎన్‌డి సత్యనారాయణమూర్తి, తంగిరాల రామిరెడ్డి, చెన్నుపాటి ఉషారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుక్కెడు మంచినీటి కోసం ప్రజలు ఎదురు చూడాల్సి వస్తోందని, గత మూడేళ్ల నుంచి అమృత్ స్కీమ్ కింద మంచినీటిపైపులైన్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని కార్పొరేటర్ ఎన్‌డిఎస్ మూర్తి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంచినీటి సరఫరాపై సమ్మర్ యాక్షన్‌ప్లాన్ అమలు చేయాలని సత్యబాబు, సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. కుక్కల బెడద పెరిగిపోయిందని కార్పొరేటర్ సత్యనారాయణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి తొమ్మిది మాసాలవుతున్నా నేటికీ కొత్తగా సామాజిక పింఛన్లు మంజూరు లేదని, వెంటనే సదరు లబ్దిదారులకు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపించాలని సత్యబాబు డిమాండ్ చేశారు.

### టిడ్కో గృహాలను ఎప్పటిలోగా కేటాయిస్తారు

అధికారులు సమాధానం ఇచ్చారని అన్నారు. డబ్బులు చెల్లించిన వారిలో 6,576 మంది ఏ ప్రాతిపదికన అర్హులు, 5,424 మందిని ఏ ప్రాతిపదికన చెల్లించారో వివరించాలని కోరారు. గడిచిన ఎనిమిదేళ్లలో వారు రూ.348 కోట్లు అద్దెల రూపంలో, మరో రూ.50 కోట్లు వడ్డీల రూపంలో సదరు లబ్దిదారులు చెల్లించుకోవాల్సి వచ్చిందన్నారు. మొత్తంగా లబ్దిదారులు రూ.420 కోట్లు నష్టపోయారని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. వైద్యం కోసమని బ్యాంక్‌ల్లో వేసుకున్న డబ్బులను కూడా రుణాల పేరుత బ్యాంకులు కట్ చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం మోపిన ఆస్తి విలువ ఆధారిత పన్నును రద్దు చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఆ దిశగా కౌన్సిల్‌లో తీర్మానం చేసి పంపాలని సత్యబాబు డిమాండ్ చేశారు. ఈ పన్నుల విధానంతో ప్రతి ఏటా 15 శాతం పన్నుల మోత తప్పడం లేదని, ఇప్పటి వరకు 100 శాతం పన్నులు పెంచారని అన్నారు. దీనికనుగుణంగా వాటర్ చార్జీలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. ఏడాది లోపు చెల్లించాల్సిన పన్నులపై కూడా 24 శాతం జరిమానా విధించడం శోచనీయమన్నారు. పన్ను చెల్లించలేదన్న పేరుతో తమ డివిజన్‌లోని రామారావు అనే వ్యక్తికి సంబంధించి పంపును వియంసి రెవెన్యూ అధికారులు కట్ చేశారని తెలిపారు. కనకదుర్గ దేవస్థానం వారు వాటర్ సప్లై, యుజిడికి సంబంధించి వియంసికి చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయడంలో అధికారులు తీవ్ర అలసత్వం వహిస్తున్నారని టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దేవస్థానం వారు రూ.2.32 కోట్లు వియంసి చెల్లించాల్సి ఉందని అధికారులే చెబుతున్నారని గుర్తుచేశారు. కౌన్సిల్ సమావేశాల్లో ఆఫీసు రిమార్క్సులకు కోరినవి ఎన్ని? ఆఫీసు రిమార్క్సులకు సమాధానం ఇచ్చినవి ఎన్ని అని వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ ప్రశ్నించారు. 2021-22 నుంచి ఇప్పటి వరకు కోరిన రిమార్క్సుకు ఎన్నింటికి సమాధానం ఇచ్చారో తెలపాలని కోరారు. దీనిపై అధికారులిచ్చిన సమాధానం సరిగా లేదన్నారు.

**రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి : సత్యబాబు**

ఆస్తి పన్ను భారాలు వేసే చట్ట సవరణను రద్దు చేయాలని, ఇళ్లు లేని వారికి రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశం సందర్భంగా బ్యానర్ చేబూని ర్యాలీగా కౌన్సిల్ హాలు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిడ్కో ఇళ్లను సదరు లబ్దిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొండ ప్రాంత ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాలని, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం ఇళ్లు పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో వియంసి, కూటమి ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు.

## రైల్వే కార్మికుల సంక్షేమానికి కృషి

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ వర్క్ షాప్ డివిజన్ 138వ డివిజనల్ కౌన్సిల్ మీటింగ్ గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం యూనియన్ కార్యాలయంలో జరిగింది. రైల్వే కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్ఎఫ్ఐఆర్ అండ్ ఎస్ సిఆర్ఇఎస్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య 18 గంటల నుంచి 20 గంటల వరకు పనిచేస్తున్నారని ఎస్ సిఆర్ఇఎస్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ కొనియాడారు. వర్క్‌షాప్‌నకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కార్మికుల పెన్షన్ విధానంలో యుపిఎస్‌ని ఒపిఎస్‌గా మార్చేందుకు కేంద్రంపై తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారన్నారు. డివిజనల్ కార్యదర్శి, ఎన్ఎఫ్ఐఆర్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఎం.జి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ 8వ వేతన సంఘాన్ని స్థాపించి త్వరితగతిన దాని సిఫార్సులను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని డిమాండ్ చేశారు. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేసి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తొలుత డివిజనల్ ప్రెసిడెంట్ బి.బాబూనాయక్ ప్రారంభోపన్యాసం చేశారు. గుంటుపల్లి బ్రాంచి కార్యదర్శి, డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ గద్దా సురేష్ పర్యవేక్షించారు. డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి ఎస్.ఎం.ఇనాయత్ పాషా, సిడబ్ల్యూసి మెంబర్లు టి.మురుగ ప్రసాద్, ఎం.నరేష్, బ్రాంచి అధ్యక్షుడు పామర్తి శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## 28న ధర్నాను జయప్రదంపై ప్రచారం

**ప్రజాశక్తి - విజయవాడ :** ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ముఠా కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరుతూ మంగళవారం గవర్నర్‌పేటలో సిపిఎం నేతలు ప్రచారం చేశారు. అన్నపూర్ణ థియేటర్, అలీ బేగ్ స్ట్రీట్, ఫ్లై వుడ్ ముఠా సెంటర్ల వద్ద ప్రచార కార్యక్రమం జరిగింది. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణ రావు, జిల్లా నాయకులు కె.దుర్గారావు, ఎం.సోమేశ్వరరావు, నాయకులుఎం.బ్రహ్మయ్య, సిహెచ్.నరసింహాలు, తిరుపతయ్య, పెద్దన్న, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సిపిఎం వినతి

**ప్రజాశక్తి-బంటుమిల్లి:** సిపిఎం నిర్వహించిన ప్రజా చైతన్యయాత్ర సందర్భంగా నాయకుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని మంగళవారం స్థానిక సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ములపర్రు కాపుటూరులోని జగనన్న కాలనీకి మెరక చేసి రోడ్డు నిర్మాణం చేయాలని, గొల్లగూడెం గ్రామంలో శ్మశానానికి వెళ్లే రోడ్డును నిర్మించాలని, ములపర్రు కాలువపై వంతెన నిర్మాణం, పాఠశాల నిర్మాణం చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములపర్రు మాజీ సర్పంచ్ గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు నాగిశెట్టి చంద్రశేఖర్ బాబు, గౌరిశెట్టి వెంకటనారాయణ, నాగిశెట్టి శ్రీనివాసరావు, బత్తుల వెంకన్న, నాగిశెట్టి కృష్ణమూర్తి, గౌరిశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## రోగులకు మెరుగైన సేవలందించాలి : మండలి

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. కమిటీ చైర్మన్ బుద్ధప్రసాద్ మాట్లాడుతూ సదరం శిబిరం సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇన్ పేషెంట్లకు అందించే ఆహారంపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులు కొల్లూరు వెంకటేశ్వరరావు, తుంగల వెంకటగిరి, బచ్చు కృష్ణకుమారి ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న డాక్టర్ గురించి స్పష్టత ఇచ్చేందుకు ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో మర్యాదదేవి, పంచాయతీ ఈవో అనిత పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీ

**ప్రజాశక్తి-పమిడిముక్కల:** మొక్కజొన్న, కూరగాయ పంటలకు వేసే పురుగు మందులు నాణ్యత పాటించాలని వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పురుగుమందు షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. నాణ్యమైన పురుగుమందులను వాడాలని సూచించారు.

## పిఎం సూర్యఘర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-గూడూరు:** పిఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతిఒక్కరూ సదివినియోగం చేసుకోవాలని డిసి చైర్మన్ పోతన స్వామి కోరారు. మంగళవారం గూడూరు గ్రామంలోని స్వయం సహాయక సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోతన స్వామి మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీలోపు నమోదు చేసుకున్న వారికి సబ్సిడీ ఉంటుందని, బ్యాంకు రుణ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి ఎన్ఎ బేగ్, విద్యుత్ ఎఈ రాజేష్ కుమార్, సోలార్ వెండర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# చిన్న పరిశ్రమల రిజిస్ట్రేషన్ ప్రారంభం

**ప్రజాశక్తి-గుడివాడ:** ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు వివిధ రాయితీలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని ముడా ఛైర్మన్ మట్టా ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌జివో హోమ్‌లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ పరిశ్రమలు నిర్వహించే వారికి వివిధ రుణ సదుపాయాలను సబ్సిడీల ద్వారా లబ్ధి పొందేందుకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి అన్నారు. ప్రతి పారిశ్రామిక, వ్యాపారవేత్తలంతా వారి యూనిట్స్‌కు సంబంధించి సర్టిఫికెట్లు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్.వెంకట్రావు, ఎంపిడివో బివై విష్ణు ప్రసాద్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి మనోజ్, సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణరావు, ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్, కార్యదర్శి అబ్దుల్ ఖుద్దూస్ పాల్గొన్నారు.

# చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దు : డిపిఒ

**ప్రజాశక్తి-గన్నవరం:** చెత్త సేకరణలో నిర్లక్ష్యం వద్దని, ప్రతి ఇంటి నుంచి సక్రమంగా చెత్తను సేకరించాలని డిపిఓ అరుణ ఆదేశించారు. మంగళవారం గన్నవరం పంచాయతీలో జరుగుతున్న చెత్త సేకరణను ఆమె పరిశీలించారు. ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. పంచాయతీ సిబ్బంది విధిగా ఇంటికి వెళ్లి చెత్త తీసుకు వెళుతున్నారా? లేదా? అనే వివరాలను అడిగారు. అనంతరం దోమల మందు పిచికారి తీరును పరిశీలించారు. ప్రజల మన్ననలు పొందేలా పంచాయతీ కార్మికులు పని చేయాలని సూచించారు. పంచాయతీలో కార్యదర్శి చెన్నకేశవరావు ఆధ్వర్యంలో సమర్థవంతంగా జరుగుతున్న చెత్త సేకరణపై ఆమె సంతృప్తి

వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అపరాల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాశక్తి-ఘంటసాల:** బహిరంగ మార్కెట్లో మినుములు, పెసలు ధరలు తక్కువగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఘంటసాల మండల వ్యవసాయ శాఖాధికారి కె.మురళీకృష్ణ తెలిపారు. మినుములు కొనుగోలు కేంద్రాన్ని కొడాలి రైతు సేవా కేంద్రం నందు, పెసలు కొనుగోలు కేంద్రాన్ని మొవ్వ రైతు సేవా కేంద్రం నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మినుములు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.7400, పెసలు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.8682గా నిర్ణయించినట్లు తెలిపారు. మినుము, పెసలు సాగు చేసిన రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధర కొరకు తప్పనిసరిగా ఈ-పంట మరియు ఈకేవైసీ పూర్తి చేసి, సిఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అపరాలు 12 శాతం తేమతో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు.

## ఇఫ్తార్ విందు

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** దాయారా మసీదులో మంగళవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్, నగర పంచాయతీ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, జలీల్, మాజీ ఏఎంసీ చైర్మన్ అబుకలాం తదితరులు పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## బీమా పత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)**

అనునిత్యం వార్తా సేకరణలో నిమగ్నమైన జర్నలిస్టుల స్వీయ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ పుట్టగుంట సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జర్నలిస్టులకు భీమా పత్రాలను పంపిణీ చేశారు. హనుమాన్ జంక్షన్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ ద్వారా ప్రమాద బీమా సౌకర్యం కల్పించారు. పోస్టల్ డిపార్ట్‌మెంట్, నివియాబూపా ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు ప్రమాద బీమా సదుపాయం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, లయన్ తాడి రంగారావు, అక్కినేని ఫణి, మల్లిశెట్టి సుబ్రహ్మణ్యం, రెడ్డి రఘుబాబు, కొమ్మూరు పవన్, తవ్వా కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఒబి నిర్మాణాలకు అనుమతులు

**ప్రజాశక్తి-గుడివాడ :** గుడివాడలో ఆర్ఒబి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో ఆర్ఓబి నిర్మాణ పనులపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న రైల్వే గేట్లపై బ్రిడ్జి నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. రైల్వేశాఖ నుండి సాంకేతిక అనుమతులు వచ్చాయని, ఇతర అనుమతులు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. అండర్


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

పాస్ నిర్మాణ పనులు కూడా త్వరగా పూర్తిచేస్తామన్నారు. ఈ సమావేశంలో నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సంజీవరాయుడు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శరత్‌చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ

**ప్రజాశక్తి-గన్నవరం:** హెచ్‌సిఎల్ ఫౌండేషన్ మద్దతుతో వాసవ్య మహిళా మండలి మహిళలకు కుట్టు మిషన్లు, టైలరింగ్ శిక్షణార్థులకు సర్టిఫికెట్లను మంగళవారం రెవెన్యూ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి. కీర్తి మాట్లాడుతూ ఆర్థికంగా మహిళలు ఎదగడానికి టైలరింగ్ వృత్తి దోహదపడుతుందన్నారు.

హెచ్‌సిఎల్ టెక్నాలజీ అడ్మిన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్‌సిఎల్ ద్వారా మహిళా సాధికారత కోసం మాత్రమే కాకుండా, చదువు మానేసిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్‌పై శిక్షణలను కూడా అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ జాషువా, డిప్యూటీ మేనేజర్ బి.శ్రీనివాసులు, హెచ్‌సిఎల్ హరిత్ ప్రోగ్రామ్ మేనేజర్ మార్షల్, గన్నవరం ఎంఆర్‌ఓ కె.శివయ్య, సర్పంచ్ ఎన్.సౌజన్య పాల్గొన్నారు.

## కర్రసాము అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా పవన్

**ప్రజాశక్తి-అవనిగడ్డ:** కృష్ణాజిల్లా కర్రసాము అసోసియేషన్ అధ్యక్షునిగా అవనిగడ్డకు చెందిన జనసేన పార్టీ నాయకుడు సింహాద్రి పవన్ ఎన్నికయ్యారు. జిల్లాలోని యువత, విద్యార్థులకు కరసాము పట్ల ఆసక్తి నేర్చుకోవాలనే తపన పెంపొందించాలని ఉద్దేశంతో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన మేరకు ఈ

అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఈ అసోసియేషన్‌కు మరో ఆరుగురితో నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్:** ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయించడం, నిత్యం ప్రజలతో మమేకమవుతూ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని పిసిసి ప్రధాన కార్యదర్శి, కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మార్నీడి బాబ్జి అన్నారు. స్థానిక పట్టాభి భవనంలో నూతనంగా ఎంపికైన మండల, పట్టణ అధ్యక్షులకు మంగళవారం నియామక పత్రాలు

అందించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాబ్జి మాట్లాడుతూ సీనియర్ నాయకుల అభిప్రాయాలను అనుభవాలను తీసుకోవాలని తద్వారా ప్రజా పోరాటాల దిశగా కార్యాచరణ రూపొందించాలని,ఎ ార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని తగిన విధంగా గుర్తిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు ధనేకుల మురళి మోహన్‌రావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్‌రావు, మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ మతీన్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-ఉయ్యూరు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన వాట్సప్ సేవలు సద్వినియోగంచేసుకోవాలని ఉయ్యూ రు ఎంపీడీవో జీఎస్వి శేషగిరిరావు అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం వాట్సప్ సేవల స్కేనర్, మనమిత్ర 9552300009 సెల్ నంబరును ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్నిరకాల ధవపత్రాలు వాట్సప్‌లోనే అంద చేస్తారని ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పాల బోనస్ పంపిణీ

**ప్రజాశక్తి-కూచిపూడి:** కూచిపూడిలోని పాల కేంద్రంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి సొసైటీ బోనస్ 33,648 రూపాయలను మంగళవారం పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షురాలు పైడిపాముల మనోహరం ఆధ్వర్యంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమానికి

రూట్ సూపర్వైజర్ కైలా రమేష్ హాజరయ్యారు. 63 మంది సభ్యులకు బోనస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి మహంకాళి సత్య శ్రీనివాస్, టెస్టర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## రోజూ గుప్పెడు బాదంతో చక్కని ఆరోగ్యం

### న్యూట్రీషియన్, వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :** రోజూ ఆహారంలో గుప్పెడు బాదం తీసుకుంటే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని ప్రముఖ న్యూట్రీషియన్, వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కష్ణస్వామి అన్నారు. కాలిఫోర్నియాలోని బాదం పప్పు బోర్డ్ ఆధ్వర్యాన విజయవాడలోని హోటల్ వివంతాలో మంగళవారం 'రోజుకు ఒక గుప్పెడు బాదం పప్పులు-నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యానికి తోడ్పడటానికి సహజ విధానం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. షీలా కృష్ణస్వామితో పాటు సంస్థ వ్యవస్థాపకురాలు, ప్రముఖ మోడల్ ప్రజ్ఞా అయ్యగారి, పలువురు ప్రముఖులు పాల్గొని సందేశం ఇచ్చారు. ప్రస్తుత వేగవంతమైన జీవన విధానంలో సమతుల్య ఆహారం ఆవశ్యకతను వివరించారు. షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల మధుమేహం, గుండెజబ్బులు, ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. డ్రైఫ్రూట్స్‌లో రారాజు అయిన క్యాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, క్యాల్షియం, డ్యెటరీ ఫైబర్, జింక్ వంటి 15 రకాల పోషకాలు సమద్ధిగా ఉంటాయని వివరించారు. ప్రజ్ఞ అయ్యంగారి మాట్లాడుతూ బాదం తినడం వల్ల చర్మసౌందర్యం కూడా మెరుగుపడుతుందని, ఒక మోడల్‌గా తాను అనుభవపూర్వకంగా ఈ విషయాన్ని గుర్తించానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆర్‌జె సౌజన్య సంధానకర్తగా వ్యవహరించారు.

## నీట్ 4.0 తో ప్రెప్ఇన్‌స్టా భాగస్వామ్యం

**ప్రజాశక్తి - ఎడ్యుకేషనల్ :** ప్రముఖ ప్లేస్‌మెంట్ సన్నాహక వేదిక ప్రెప్ఇన్‌స్టా ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 4.0 నేషనల్ ఎడ్యుకేషనల్ అలయన్స్ ఫర్ టెక్నాలజీ కార్యక్రమంలో భాగమైందని సంస్థ ప్రతినిధులు మనీష్ అగర్వాల్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో వివరాలు తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులను పరిశ్రమకు కావాల్సిన నైపుణ్యాలు, పోటీతో కూడిన అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు సిద్ధం చేస్తుందన్నారు. సాంకేతిక విద్యను మార్చే ప్రెప్ఇన్‌స్టా కోర్సులు ఇప్పుడు నీట్ 4.0 పోర్టల్ ద్వారా పొందొచ్చన్నారు. 2019లో స్థాపించిన ప్రెప్ఇన్‌స్టా జనరేటివ్ ఎఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలలో విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించడంపై దృష్టి పెడుతుందన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన నెట్‌వర్క్‌ను 250 కాలేజీలకు విస్తరించాలన్నది ధ్యేయంగా పెట్టుకుందన్నారు. 2019లో విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన నీట్ కార్యక్రమం, విద్యార్థులు ముఖ్యంగా ఆర్థికంగా, సామాజికంగా అణిచివేతకు గురయ్యే నేపథ్యం కలిగిన వారికి సాంకేతిక విద్యా పరిష్కారాలు చూపి వారి ఉపాధి అవకాశాలు పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించిందన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న మంత్రి సవిత

చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

# చేనేతలకు ప్రతిరోజూ ఉపాధే లక్ష్యం

### మంత్రి సవిత

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరి చీరలు, డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు, డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి, ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్ల ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పనిముట్లను 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. ముడిసరుకులు సబ్సిడీలో ఇస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియోలో అగ్రగామి ఎస్యూడీ లైఫ్

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :**

ప్రముఖ భీమా సంస్థగా పేరుగాంచిన స్టార్ యూనియన్ డైఈచీ లైఫ్ ఇన్సూరెన్స్ తన క్లైమ్ సెటిల్మెంట్ రేషియోలో పెరుగుదల సాధించినట్లు ఎస్‌యుడి డైరెక్టర్ అభయ్ తివారి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లెయిమ్ సెటిల్‌మెంట్ అనుభవాన్ని నిరంతర మెరుగుదలతో ఆవిష్కరణ, సమర్థత, కస్టమర్ కేంద్రీకృతపై దృష్టిపెట్టి విప్లవాత్మకంగా మారుస్తోందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే, ఎస్‌యుడి లైఫ్ వ్యక్తిగత క్లెయిమ్‌ల కోసం 98.29 శాతం సెటిల్‌మెంట్ రేషియో, గ్రూప్ క్లెయిమ్‌ల కోసం 95.53 శాతం, ప్రధాన్ మంత్రీ జీవిత జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై) క్లెయిమ్‌ల కోసం 99.09 శాతం సెటిల్‌మెంట్ రేషియో సాధించిందన్నారు. కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్సరం పనితీరు 2022-23 ఆర్థిక సంవత్సరం నుండి గణనీయమైన మెరుగుదలని సూచిస్తుందని, ఆ సమయంలో అది వ్యక్తిగత క్లెయిమ్‌ల కోసం 96.07 శాతం, గ్రూప్ క్లెయిమ్‌ల కోసం 97.37 శాతం, పిఎంజెజెబివై క్లెయిమ్‌ల కోసం 96 శాతం స్థిరమైన సెటిల్‌మెంట్ రేషియోలను నిర్వహించిందని అన్నారు.

ఈ పెరుగుదల 2021-22 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమైందని, అప్పటికి ఎస్ యూడీ లైఫ్ వ్యక్తిగత క్లెయిమ్‌ల కోసం 97.42 శాతం, గ్రూప్ క్లెయిమ్‌ల కోసం 97.95 శాతం, పిఎంజెజెబివై క్లెయిమ్‌ల కోసం అద్భుతమైన 98.26 శాతం సెటిల్‌మెంట్ రేషియోను సాధించిందన్నారు. క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియోలను నిరంతరం పెంచుకుంటూ, ఎస్‌యుడి లైఫ్ తన కార్యనిర్వహణలో విశిష్టమైన పనితీరు కనబరుస్తూ ముందుకు సాగుతున్నట్టు చెప్పారు.

# క్రీడలతో అత్యున్నత గౌరవం : శాప్ చైర్మన్

బహుమతులందజేస్తున్న శాప్ చైర్మన్ రవినాయుడు

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** క్రీడల్లో అత్యుత్తమంగా రాణించే క్రీడాకారులందరికీ ప్రపంచంలోనే అత్యున్నత గౌరవం దక్కుతుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ సైన్స్ డిపార్టుమెంట్లు సంయుక్తంగా నిర్వహించిన 50వ క్రీడా వార్షికోత్సవానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటా కింద 25 ఫ్రీ సీట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమన్నారు. క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సిద్ధార్థ విద్యాసంస్థను మిగిలిన కళాశాలలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. క్రీడా ప్రోత్సాహకాల పెంపు, స్పోర్ట్స్ కోటా 2 శాతం నుంచి 3శాతానికి పెంచిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అనంతరం ప్రత్యేక ఆహ్వానితులైన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి తరిమి సూర్యచరిష్మా మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం కష్టమైనప్పటికీ ఇష్టంగా భావించి ముందుకెళ్తే విజయం సాధ్యమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రాక్టీస్ అనేది అనునిత్య ప్రక్రియన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్‌ను కళాశాల యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎమ్.రాజయ్య, సిద్ధార్థ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్‌ఓడీ టి.వి.బాలకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోద్రేజ్ జెర్సీ కొత్త ప్రణాళిక

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :**

పాడి పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న గోద్రేజ్ జెర్సీ, 2026 ఆర్థిక సంవత్సరం కోసం దాని సరికొత్త 3/3 లీప్‌ఫ్రాగ్ వ్యూహాన్ని ఆవిష్కరించిందని సంస్థ సిఇఒ భూపేంద్ర సూరి తెలిపారు. నగరంలోని జెర్సీ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ముందస్తు ఆలోచనాత్మక చొరవ కంపెనీ ఉత్పత్తి శ్రేణిని విస్తరించడం, విస్తృత స్థాయిలో మార్కెట్‌లోకి చొచ్చుకుపోవడాన్ని ప్రోత్సహిం చడం ప్రధాన ఉద్దేశమని అన్నారు. నిరంతర ఆవిష్కరణల ద్వారా వినియోగ ారుల అనుభవాన్ని మెరుగు పరచాలని లక్ష్యంగా నిర్దేశించు కుందని తెలిపారు. బాదం మిల్క్, పనీర్, పెరుగు అనే మూడు ప్రధాన ఉత్పత్తులపై దృష్టి సారించడం ద్వారా గోద్రేజ్ జెర్సీ పాల విలువ ఆధారిత పోర్ట్‌ఫోలియోలో ఆధిపత్య శక్తిగా ఎదిగేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటోందని తెలిపారు.

## సిగరెట్ల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :**

సిగరెట్ బ్లాక్ మార్కెట్ ను అడ్డుకునేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు ఫిలిప్ మోరిన్ ఇంటర్నేషనల్ అధిపతి వాన్ దురెన్ తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో అక్రమ సిగరెట్‌లను అడ్డుకోవడం అనే అంశంపై సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా పోర్టులు, విమానాశ్రయాలు, సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ సిగరెట్ రవాణా జరుగుతుందని దీనిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## నవోదయలో తిరువూరు విద్యార్థుల ఉత్తీర్ణత

**ప్రజాశక్తి - తిరువూరు :**

నవోదయ ఎంట్రాన్సు ఫలితాల్లో తిరువూరు విద్యార్థి కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఐదుగురు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం.శిరీష తెలిపారు. జనవరి 20న జరిగిన 6వ తరగతిలో ప్రవేశ పరీక్షకు తమ విద్యార్థులు హాజరు కాగా ఐదుగురు వేలేరు లోని నవోదయ పాఠశా లకు అర్హత సాధించి నట్లు ఆమె చెప్పారు. మం చి ఫలితాలు సా ధించిన విద్యా ర్థులను అభి నందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.